జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 27 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## ప్రజల సమస్యల పరిష్కారానికి

# ఎమ్మెల్యే శ్రీగణేష్ కట్టుబాటు



బోయిన్ పల్లి, ఏప్రిల్ 26.(ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రతి రోజూ లాగే ఆదివారం కూడా తన నివాసానికి వచ్చిన ప్రజలను నేర ు గా కలుసుకుని వారి సమస్యలను సావ ధానంగా విన్నారు. ప్రజలు ఎదురొ ్కంటున్న ఇబ్బందులను తెలు సుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి



# హిందూ ధర్మ పరిరక్షణ కోసం

# ప్రతి హిందువు నడుం బిగించాలి

**-ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘనంగా హిందూ సమ్మేళనం -**

**- ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా వైభవంగా కార్యక్రమాలు**

**- సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారుల నృత్యాలు**

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో హిందూ సమ్మేళనం పప్పు పటేల్ గ్రౌండ్ లో కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతజయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శివ రుద్ర సాధువు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హిందువు నడుం బిగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.హైందవ సంస్కృతి, సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ఆర్ఎస్ఎస్ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.హిందూ సమాజాన్ని జాగృతపరిచే దిశగా నిర్వహించిన ఈ సమ్మేళనంలో పలువురు వక్తలు సనాతన ధర్మ విశిష్టతను వివరించారు.చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రామాయణ, మహాభారత

## 400 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే

# రెవెన్యూ అధికారులు

# ఏం చేస్తున్నారు..?



**-ప్రభుత్వ భూమిని కాపాడుతామని చెప్పే హైడ్రాధికారులకు ఇది కనబడటం లేదా?**

**- కబ్జాకు గురికాకుండా చూసి ప్రభుత్వ పారశాలకు చందెల చర్యలు తీసుకోవాలి**

**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) : హైటెక్ సిటీకి కూతవేటి దూరంలో 400 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే రెవెన్యూ అధికారులు హైడ్రాధికారులు ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ సర్వేనెంబర్ 18లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో 4 ఎకరాల1

# మలేషియాలో కరాటే కప్

## - తెలంగాణ విద్యార్థుల సత్తా

అల్వాల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) అల్వాల్ సర్కిల్ హెచ్ఎంటి కాలనీ లో ఉన్న బైహు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ , ఏప్రిల్ 19: ఏప్రిల్ 17 నుంచి 19 వరకు మలేషియాలో నిర్వహించిన సైలెంట్ నైట్ ఇంటర్నేషనల్ కరాటే కప్--2026 ఘనంగా ముగిసింది. ఇండోనేషియా, మలేషియా, శ్రీలంక, సింగపూర్, భారత్, పాకిస్తాన్, ఇరాన్, డెన్మార్క్ దేశాల క్రీడాకారులు పాల్గొని పోటీలను ఉత్కంఠభరి తంగా మార్చారు.ఈ అంతర్జాతీయ వేదికపై తెలంగాణకు చెందిన బైహు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో మెరిశారు. మొత్తం



# పీఎం విద్యాలక్ష్మీపథకశీ సహకారంతో

## - తెలంగాణ యువతకు జపాన్ లో ఆతిథ్య రంగం ఉద్యోగవకాశాలు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి): తెలంగాణ యువతకు పీఎం విద్యాలక్ష్మి పథకం సహకారంతో ఆతిథ్య రంగంలో డిగ్రీ పూర్తి చేసిన వారికీ జపాన్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు హైదరాబాద్ లోని వింగిగ్ అకాడమీ జపాన్ లోని జపాన్ - ఇండియా కో ఆపరేషన్ సంస్థతో ఒప్పందం చేసుకుంది.ఈ మేరకు హైదరాబాద్, కొండాపూర్,వింగిగ్ అకాడమీ కార్యాలయంలో ఆదివారం జపాన్ - ఇండియా కో ఆపరేషన్ సంస్థ చైర్మన్

## హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హిందువు నడుం బిగించాలి -- శివ రుద్ర సాధువు

**-ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘనంగా హిందూ సమ్మేళనం --**
**ఆర్‌ఎస్‌ఎస్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా వైభవంగా కార్యక్రమాలు**
**- సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారుల నృత్యాలు**



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో హిందూ సమ్మేళనం పప్పు పటేల్ గ్రౌండ్ లో కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శతజయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శివ రుద్ర సాధువు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హిందువు నడుం బిగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.హైందవ సంస్కృతి, సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.హిందూ సమాజాన్ని జాగృతపరిచే దిశగా నిర్వహించిన ఈ సమ్మేళనంలో పలువురు వక్తలు సనాతన ధర్మ విశిష్టతను వివరించారు.చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రామాయణ, మహాభారత ఇతిహాసాల ఆధారంగా చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి.హిందువులంతా ఐక్యంగా మెలగాలని, ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పే వేదాలు, పురాణాలు మనకు మార్గదర్శకాలని తెలిపారు.చత్రపతి శివాజీ మహారాజ్, శంభాజీ మహారాజ్‌ల వీరోచిత పోరాటాలను గుర్తుచేసి, దేశభక్తి, ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో ఉండాలని పేర్కొన్నారు.దేశానికి ఉగ్రవాదం, నక్సలిజం వంటి సవాళ్లు ఉన్నప్పటికీ వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. విదేశీ కుట్రలను తిప్పికొడుతూ భారతదేశం ప్రపంచస్థాయిలో ఎదుగుతోందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి శివ రుద్ర సాధువు, జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి, వనవాసి కళ్యాణ పరిషత్ పో ట్రెజరర్ హనుమంతు ప్రసాద్, విద్యాసాగర్ పటేల్,మృత్యుంజయ, శ్రీనివాస్, హరీష్ బాబు తదితరులు హాజరయ్యారు.

# శ్రీ వాసవి మాత జయంతి రాష్ట్రోత్సవం -- నేడు తెలంగాణలో ఘనంగా వేడుకలు

**-అహింస, ధర్మం, త్యాగానికి ప్రతీకగా వాసవి మాత ఆరాధన**



**నాగారం, ఏప్రిల్25,(ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రోత్సవంగా ప్రకటించిన శ్రీ వాసవి మాత జయంతి నేడు రాష్ట్రవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడుతోంది. వైశాఖ శుక్ల పక్ష దశమి సందర్భంగా ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ పవిత్ర దినం ఈ ఏడాది ఏప్రిల్ 26, 2026న వచ్చింది .ఈ సందర్భంగా హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించబడుతున్నా యి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవి మాత ఆశీర్వాదాలు పొందుతు న్నారు. ముఖ్యంగా హైదరా బాద్‌లోని రవీంద్రభారతి వేదికగా భారీ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించబడుతూ, మంత్రులు మరియు ప్రముఖులు పాల్గొన నున్నట్లు సమాచారం .వాసవి మాత జయంతి కేవలం ఆధ్యాత్మిక ఉత్సవమే కాకుండా, అహింస, నీతి, త్యాగం వంటి విలువలను సమాజంలో విస్తరి ంచే సందేశదాయక దినం గా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయ ంతో ఈ పండుగకు మరింత గౌరవం పెరిగి, గ్రామస్థాయి నుండి నగర స్థాయి వరకు ప్రజలందరూ ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.ఈ విధంగా, నేడు జరుపుకుంటున్న వాసవి మాత జయంతి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ, సమాజంలో ఐక్యత మరియు సద్భావనను పెంపొందించే మహత్తర సందర్భంగా నిలుస్తోంది.




# నరేంద్ర మోదీ 133వ మన్ కి బాత్ కార్యక్రమం

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి** ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మిడి కిరణ్ రెడ్డి పర్యవేక్షణ లో, జీవన్ రెడ్డి శక్తి కేంద్రంలోని బూత్‌లలో 447, 450, 459, 460 భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటన మహామంత్రివర్యులు చంద్రశేఖర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్లా వీరేందర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ జీ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నిర్మాణం అత్యంత ముఖ్యమని పేర్కొ న్నారు. ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు చేరువ కావాలని, సమిష్టి కృషితో సంస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, సేవా భావం మరియు కార్యదీక్షతో పనిచేస్తే పార్టీ విజయాలు సులభమవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు బండారు శైలజ జిల్లా ప్రధాన కార్యదర్శులు బోల్గాం యశ్పాల్ గౌడ్, బండారి భాస్కర్, ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, శ్రీమతి నందికొండ గీతారెడ్డి జిల్లా కార్యదర్శులు నరేష్ యాదవ్, నూతి శ్రీనివాసరావు, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ అమూల్య రెడ్డి,



బొగ్గుల మాధవరెడ్డి,డివిజన్ జనరల్ సెక్రటరీ గౌని వెంకటేశ్ గౌడ్ , డివిజన్ ఉపాధ్యక్షులు కాటం శేఖర్ గౌడ్ , కంది శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ సెక్రెటరీ శ్రీకాంత్ గౌడ్, చందు మరియుడివిజన్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, మోర్చా అధ్యక్షులు, మరియు బిజెపి సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 333వ ఆరాధన మహోత్సవం



**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** ప్రధాన కూడలిలో స్వామీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య.కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం చైర్మన్ కేషోజు లక్ష్మీనారాయణ చారి, సమ్మని మురళీ చారి, సద్గుణచారి, సాంబయ్య, శంకర్, గురవయ్య చారి, గోవింద్ చారి, బ్రహ్మచారి, పాండు చారి, విష్ణు చారి, నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, మల్లేష్ గౌడ్, వెంకన్న, నవీన్ గౌడ్, శివాజీ, సందీప్ యాదవ్, రామక్రిష్ణ, నగేష్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భవాని నగర్‌లో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 3వ వార్షికోత్సవం ఘనంగా

**. మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు శాలువాతో సన్మానం**
**. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 26.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్పల్లి 262వ డివిజన్ భవాని నగర్‌లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి పొంది 333 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, అలాగే ఆలయం మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలు పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు శాలువాతో సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పిట్లంపల్లి డాక్టర్ రామలింగ చారి, దేవస్థానం వైస్ చైర్మన్ బాడోజు సాయన్న చారి మాట్లాడుతూ, స్వామివారి ఆశీస్సులతో ప్రాంతంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని కోరుకున్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పూసల రమేష్ చారి, కాళిదాస్, గణేష్ చారి, ఉమాపతి, తరుణ్, శ్రీశైలం చారి, పూజంగారి సుజాత, శ్యాంసుందర్, బుర్రి యాదగిరి, మోహన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ కట్టుబాటు



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 26.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రతి రోజూ లాగే ఆదివారం కూడా తన నివాసానికి వచ్చిన ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలపై స్పందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది.

# పీఎం విద్యాలక్ష్మిపథకశీ సహకారంతో :

## - తెలంగాణ యువతకు జపాన్ లో ఆతిథ్య రంగం ఉద్యోగవకాశాలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ యువతకు పీఎం విద్యాలక్ష్మి పథకం సహకారంతో ఆతిథ్య రంగంలో డిగ్రీ పూర్తి చేసిన వారికీ జపాన్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు హైదరాబాద్ లోని వింగిగ్ అకాడమీ జపాన్ లోని జపాన్ - ఇండియా కో ఆపరేషన్ సంస్థతో ఒప్పందం చేసుకుంది.ఈ మేరకు హైదరాబాద్, కొండాపూర్,వింగిగ్ అకాడమీ కార్యాలయంలో ఆదివారం జపాన్ - ఇండియా కో ఆపరేషన్ సంస్థ చైర్మన్ కేంజి ఒకు ముర, వైస్ చైర్మన్ జూన్ ఓయబు లతో వింగిగ్ అకాడమీ సీఈఓ ఉ ఎండి.సింగిరెడ్డి లక్ష్మి రవినాథ్ రెడ్డి ఆతిథ్య రంగంలో డిగ్రీ పూర్తి చేసిన వారికీ జపాన్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒప్పందం చేసుకున్నారు.ఈ సందర్భంగా కేంజి ఒకు ముర మాట్లాడుతూ... మానవ వనరుల కొరత కారణంగా జపాన్ ప్రభుత్వం 1.23 మిలియన్ల మంది విదేశీ కార్మికులను స్వీకరించే ప్రణాళికను రూపొందించిందని, ముఖ్యంగా ఆతిథ్య రంగంలో శ్రామిక శక్తి కొరత చాల ఉందని తెలిపారు.జపాన్ కు ప్రతి సంవత్సరం సుమారు 5 లక్షల ఉద్యోగాలు అవసరం ఏర్పడిందని,జపాన్ లో భారతీయులకు మంచిపేరు ఉందని, అక్కడి చట్టాలను గౌరవిస్తూ కష్టపడి పనిచేస్తారని నమ్మకం ఉందని,ఇతర దేశాలలో పోల్చితే జపాన్ లో కార్మిక చట్టాలు చాలా కఠినంగా కార్మికులకు అండగా ఉంటాయని అన్నారు.తప్పనిసరిగా జాపనీస్ భాష నేర్చుకొని ఆతిథ్య రంగంలో డిగ్రీ సాధించిన లేక ఆన్లైన్ లో డిగ్రీ చేస్తున్న వారికీ జపాన్ లోని ప్రముఖ హోటళ్ల నుంచి కండిషనల్ ఆఫర్ లెటర్ తో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ యువతకు జపాన్ ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి హైదరాబాద్ వింగిగ్ అకాడమీ తో ఒప్పందం చేసుకున్నామని, తెలంగాణ రాష్ట్ర యువత సిద్ధమై, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవలని కేంజి ఒకు ముర కోరారు.సింగిరెడ్డి లక్ష్మి రవినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ పూర్తి అయిన వెంటనే (18 నుంచి 26 సంవత్సరాల వయస్సు) గల విద్యార్థులు ఒక్క రూపాయి ఫీజు చెల్లించే అవసరం లేకుండా పీఎం విద్యాలక్ష్మి పథకం(ఎడ్యుకేషన్ లోన్) ద్వారా పూర్తి ఫీజు చెల్లిశీపు సౌకర్యం కల్పిస్తున్నామని, మూడున్నర సంవత్సరాల తర్వాత వాయిదా పద్ధతిలో లోన్ చెల్లించే వెసులుబాటు ఉంటుందని, వింగిగ్ అకాడమీ ఆతిథ్య రంగంలో ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్ ప్రస్తుతం ఫుడ్ అండ్ బెవరేజెస్, హాస్పిటాలిటీ డిగ్రీ కోర్స్ అందిస్తున్నామని, ఈ మూడేళ్ళ కోర్సులో చేరిన విద్యార్థులకు మొదటి మూడు నెలలు అకాడమీలో జపాన్ ప్రతినిధులచే జపనీస్ లాంగ్వేజ్ శిక్షణ అందించి, అనంతరం ఆన్లైన్ లో విద్య అందించడంతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ లో భాగంగా ప్రతి నెల రూ. 8 వేల నుంచి రూ.15 వేల స్టైఫెండ్ అందించి, హైదరాబాద్, విజయవాడ,బెంగుళూరు, వైజాగ్ తదితర ప్రాంతాలలో ప్రముఖ హోటళ్ల లలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇది పూర్తిగా డిగ్రీతో సమానమైన కోర్సు అని, ఉత్తర్ ప్రదేశ్ లోని మంగళయతన్ యూనివర్సిటీ అనుబంధంతో వింగిగ్ అకాడమీలో శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. జపాన్ లాంగ్వేజ్ పట్టు సాధించిన వెంటనే డిగ్రీ సాధించిన లేక ఆన్లైన్ లో డిగ్రీ చేస్తున్న వారికీ ప్రతి నెల రూ. 1.2 లక్షల నుంచి రూ. 2 లక్షల వేతనంలో జపాన్ ఉద్యోగ అవకాశాలు కలిస్తామని వెల్లడించారు. ఇప్పటికే అనేకమంది విద్యార్థులను జపాన్ పంపించిన అనుభవం వింగిగ్ ఉందని, నార్మల్ డిగ్రీలు చదివి కాలయాపన చేయకుండా వింగిగ్ అందించే డిగ్రీ కోర్సులతో కేవలం మూడు నెలల్లోనే వేతనం ప్రారంభం అవుతుందని తెలిపారు. తెలంగాణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైకో ప్రతినిధులు యమవుకో, తానబే, హిరోనాక,ఒగవా తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జాతరను విజయవంతం చేద్దాం

## - దేవుని ఎర్రవల్లిలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**చేవెళ్ల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** ఈ నెల 30న చేవెళ్ల లో నిర్వహించనున్న మహనీయుల జాతరను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను దేవుని ఎర్రవల్లి 3 వ వార్డులో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయులు సామాజిక న్యాయం, సమానత్వం, అంటరానితనం నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రావ్, బసవేశ్వర మహరాజ్ వంటి మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమానత్వ సమాజ నిర్మాణమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎదిరే చంద్రయ్య, మాసన్నగారి మాణిక్యరెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు హరిజన్ శివయ్య, అధ్యక్షుడు బ్యాగరి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరికే మల్లేష్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, మహనీయుల కమిటీ వైస్ చైర్మన్ మాచన్నపల్లి రామస్వామి, కోశాధికారి ఏర్పుల మల్లేష్, కమిటీ సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్, జంగయ్య గౌడ్, మహేందర్, యాదయ్య, రమేష్, దశరథ్, గడ్డమీ శీను, బుచ్చయ్య, శ్రీకాంత్, మల్లేష్, చరణ్, జగదీష్ పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి డివిజన్‌లో జనసేనకు యువత భారీ చేరిక

## - పార్టీ కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణం
## - జనసేన పార్టీలో కొత్తగా చేరిన యువతకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన పార్టీ కో-ఆర్డినేటర్ ప్రేమకుమార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీకి యువత మద్దతు రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని 5వ ఫేజ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన పలువురు యువకులు అధికారికంగా జనసేనలో చేరారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలు, ఆయన ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఈ యువత చేరినట్లు తెలిపారు. ఈ చేరిక కార్యక్రమాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గ అడక్ కమిటీ సభ్యుడు వేముల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ప్రేమకుమార్ కొత్తగా చేరిన యువతకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రోహిత్ గౌడ్, సాయి శ్రవణ్, భాను ప్రకాష్, రోహన్, సాయి పవన్ తేజ్, భరత్, గణేష్, వర్షిత్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ జనసేనలో యువతకు విశేష ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తే మంచి నాయకులుగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, రణదీప్, గుణశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా కూకట్‌పల్లి ప్రాంతంలో జనసేన పార్టీ బలం పెరుగుతున్న సంకేతంగా ఈ యువత చేరిక నిలిచింది.

# శ్రీ వాసవి మాత జయంతోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి** నేడు రామాంతపూర్‌అంబర్‌పేట్ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న వాసవి మాత జయంతోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ శుభ సందర్భంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు, అనంతరం అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళా విభాగం సమక్షంలో ఈ ఉత్సవం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్యా వైశ్య ముఖ్య సభ్యులు శ్రీ పురుషోత్తం గుప్త కృష్ణ మూర్తి గుప్తా పాండయ్య గుప్తా ఆర్యా వైశ్య సంగం అధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్ గుప్తా ప్రకాష్ గుప్తా నాగేష్ గుప్తాకొండయ్య గుప్తా శ్రీనివాస గుప్తా రమేష్ గుప్తా బిక్షపతి గుప్తా మహిళా విభాగం అధ్యక్షులు జయమ్మ , పద్మ సుజాత కాలని వాసులు పలువురు ఆర్యా వైశ్య సంగం సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎల్ ఓ సీ పత్రాలు అందజేత

## - టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో మరోసారి మానవతా పరిమళం వెల్లివిరిసింది. కూకట్ పల్లి డివిజన్ దయ రుగుదకు చెందిన జిల్లెల రాణి (56), భర్త నరేందర్ రెడ్డి కుడి కన్ను చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేరిన సందర్భంలో, వారికి ఆర్థిక సహాయం అందించబడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1,00,000 (లక్ష రూపాయల) ఎల్ వో సి పత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా నరేందర్ రెడ్డి కి అందజేశారు. ఈ సహాయం పట్ల నరేందర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, మేకల రమేష్, తూము సంతోష్, గంధం రాజు, మేకల సుదర్శన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయాలు అవసరమైన వారికి చేరుతున్నాయని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు



**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ అంజనా నాట్యాలయ భరతనాట్యం డాన్స్ స్కూల్ ముల్కనూరు సాయి శ్రీ గారి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది పుష్పాంజలి, భో శంభో, భైరవి అష్టకం, రాజా రాజేశ్వరి స్తోత్రం, మా ధవ పంచకం, విన్నపాలు వినవలె, శివ పంచాక్షరీ, రామ రామ రామ్,అష్టలక్ష్మి, నాట్య సుధా, అదవుమల్లిక, శ్యామలే మీనాక్షి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## నాయకుల ఆశీర్వాదాలతో మక్కాల సత్యనారాయణ పుట్టినరోజు వేడుక



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 26. (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బోయినపల్లి రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా మాధవరం కృష్ణారావు ని కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ని కలసి ఆశీర్వాదం తీసుకోగా, ఆయన కూడా శాలువా కప్పి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిఎస్ పోచయ్య రాజు గౌడ్, కృష్ణారెడ్డి, పిట్ల ముధిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకారుడు నాగార్జునపు రాము దంపతులకు సత్కారం



**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఉత్సవ సమితి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333 వ ఆరాధన మహోత్సవం సరూర్ నగర్ మున్సిపల్ గ్రౌండ్ లో నిర్వహించిన ఆరాధన ఉత్సవంలో భాగంగా ప్రముఖ చిత్రకారుడు నాగార్జునపు రాము చిత్రకళా రంగంలో చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు ఉత్సవ కమిటీ చైర్మన్ రాయ బండి పాండురంగ చారి, అధ్యక్షులు మారోజు రామాచారి, వైస్ చైర్మన్ మోత్కూరు మల్లాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందిర, తదితర సభ్యులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకున్న ఆకాశమొల్ల కృష్ణ



**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా ఎప్రిల్ 14న హైద్రాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్యక్రమంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలు రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు దళితరత్న అవార్డులు అందజేశారు. రంగారెడ్డి జిల్లా,షాబాద్ మండలం,బోడంపహడ్ గ్రామానికి చెందిన ప్రముఖ సంఘసేవకులు కాశమొల్ల కృష్ణ దళితరత్న అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఈ అవార్డును ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.తన సేవలను గుర్తించి మారుమూల గ్రామానికి చెందిన నన్ను ఈ ఆవార్డుకు ఎంపిక చేసిన ప్రతీ ఒక్కరికి కాశమొల్ల కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు యాదయ్య,న్యాయవాదులు సవల్ల సత్యనారాయణ,పి.కృష్ణయ్య,జర్నలిస్టు గిరి,కల్యాణ్ గౌడ్,ధనుంజయ్,సత్యంగౌడ్,శేఖర్,నర్సింలు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి కల్యాణం... కమనీయం

**- కనులపండువగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కల్యాణోత్సవం**

**- స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పులకించిన భక్తజనం**



**తలకొండపల్లి, ఏప్రిల్26 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ఆదివారం స్వామివారి కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు.13వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచ్ బూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఆలయ చైర్మన్ మొగిలి శెట్టి జగన్,వైస్ చైర్మన్ ఢిల్లీ నిరంజన్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యుల అధ్వర్యంలో ఆలయాన్ని పచ్చని తోరణాలతో,కలర్ కలర్ లైట్లతో,రకరకాల పువ్వులతో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.వేదపండితులు రామేశ్వర మూర్తి,శ్రీనివాస మూర్తిల అధ్వర్యంలో మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణోత్సవం వైభవంగా కొనసాగింది.స్వామి వారి కల్యాణ మండపంలో గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ సొప్పరి మేఘమాల చంద్రశేఖర్,సొప్పరి సుగుణ సంతోష్‌లు పుణ్య దంపతులు కూర్చుని ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణోత్సవాన్ని జరిపించారు.స్వామి వారి



కళ్యాణానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్,ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..స్వామి వారి కళ్యాణాన్ని తిలకించడానికి వేల సంఖ్యలో భక్తులు హాజరు కావడం హిందూ ధర్మ సమూహానికి నాందిగా పలుకుతుందన్నారు.ప్రతి ఒక్కరూ దైవభక్తితో ఉంటే ముక్తి లభిస్తుందన్నారు.ప్రతి ఏటా జరిగే స్వామి వారి కల్యాణోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారి కల్యాణాన్ని వీక్షించడం భక్తి మార్గానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు.ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పులకించారు.అనంతరం గ్రామానికి చెందిన సొప్పరి తిరుపతయ్య,విట్టల్,సంతోష్‌లు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సాయంత్రం ఆలయం చుట్టూ బండ్లు తిరుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఆలయ చైర్మన్ మొగిలి శెట్టి జగన్,వైస్ చైర్మన్ ఢిల్లీ నిరంజన్,ఉప సర్పంచ్ చంద్రశేఖర్,కమిటీ సభ్యులు ఆంజనేయులు గౌడ్,రఘుమారెడ్డి,బురమోని అంజయ్య,బురమోని లక్ష్మీనారాయణ,గ్రామ పెద్దలు అంజనేయులు గౌడ్,వార్డు సభ్యులు గొర్రె మల్లేష్ ముదిరాజ్,శివ కుమార్ గౌడ్,బాషమోని మల్లేష్ నాయకులు బురమోని శ్రీకాంత్,పబ్బతి వెంకటయ్య,శేఖర్,శివరాజ్ గౌడ్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు మహిళలు తదితరులు ఉన్నారు.

# మాత రమాయి అంబేద్కర్‌కు ఘన నివాళులు

**- అర్పించిన గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కర్క నాగరాజు**

**బాలానగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** ముంబైలోని వర్లీనాకా ప్రాంతంలో ఉన్న మాత రమాయి అంబేద్కర్ సమాధి స్థలం "త్యాగభూమి"ని తెలంగాణకు చెందిన ప్రముఖ అంబేడ్కరైట్ నాయకుడు, గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కర్క నాగరాజు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా "మాత రమాయి స్మారక సమితి" అధ్యక్షులు అమోల్ సాలుంకే నాగరాజుకు బుద్ధుడి పంచశీల ఖండువ కప్పి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం మాత రమాయి సమాధి వద్ద కొవ్వొత్తులు వెలిగించి, పూలమాలలు అర్పించి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక మాత రమాయి అంబేద్కర్ అని కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లిన సమయంలో కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుని, పిడికలు అమ్మి వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషిస్తూ, ఆయన చదువులకు సహకరించిన గొప్ప త్యాగమూర్తి రమాయి అని పేర్కొన్నారు. తన పిల్లలు సరైన వైద్య సదుపాయాల లేమితో మరణించినప్పటికీ, ఆ బాధను



తనలోనే దాచుకుని కోట్లాది భారతీయులను తన సంతానంగా భావించిన గొప్ప మాతృమూర్తిగా ఆమెను స్మరించుకున్నారు."ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక ఒక మహిళ ఉంటుందనే నానుడికి అంబేద్కర్ జీవితం గొప్ప ఉదాహరణ" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మహారాష్ట్ర కార్యదర్శి నాగ్ సేన్ మాలజీ, ఎం.టి.బి.ఎఫ్ నాయకులు సతీష్ యాదవ్, మూలనివాసి మాలజీ తదితరులు పాల్గొన్నారు. మాత రమాయి అంబేద్కర్ త్యాగం, సేవలు సమాజానికి చిరస్థాయిగా మార్గదర్శకంగా నిలుస్తాయని నాయకులు అభిప్రాయపడ్డారు.

## బాలానగర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**- అతివేగంగా దూసుకొచ్చిన లారీ పాదాచారిని ఢీకొట్టింది... అక్కడికక్కడే మృతి**

**-డ్రైవర్ నిర్లక్ష్యం మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం... బాలానగర్ సిఐ నరసింహారాజు**

**బాలానగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :**బాలానగర్ ప్రాంతంలో మళ్లీ నిర్లక్ష్య డ్రైవింగ్ ఒక అమాయక ప్రాణాన్ని బలి తీసుకుంది. శనివారం రాత్రి జరిగిన ఈ దారుణ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. బాలానగర్ సీఐ టి. నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ నుంచి వై జంక్షన్ వైపు వెళుతున్న లారీ (టూ07ఖూ1278) ఇందిరానగర్ యూ-టర్న్ వద్ద రోడ్డు దాటుతున్న పాదచారిని ఢీకొట్టింది. అతివేగంతో దూసుకొచ్చిన ఈ లారీ బలంగా ఢీకొట్టడంతో, బాధితుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు ఇందిరానగర్ నివాసి బానోత్ కిషన్ (45)గా గుర్తించారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే బాలానగర్ పోలీసులు



సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, డ్రైవర్ నిర్లక్ష్యం, మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. బాలానగర్ ప్రాంతంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. ట్రాఫిక్ నియంత్రణ, వేగ నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం... ఒక కుటుంబానికి తిరిగిరాని నష్టం. జాగ్రత్తగా డ్రైవ్ చేయండి -- ప్రాణాలు కాపాడండి.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన మహోత్సవాలు

### -విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు

**బాలానగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలానగర్ మండలంలోని ఫతేనగర్ డివిజన్‌లో భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక వాతావరణం నిండిన విశేష కార్యక్రమం ఘనంగా జరిగింది. మహానుభావుడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. భక్తుల హాజరుతో ప్రాంతం ఆధ్యాత్మిక కాంతితో నిండిపోయింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కంచి మహేందర్, పులి శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పండాల సతీష్ గౌడ్, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు భవిష్యత్తును ముందుగానే తెలిపిన మహానుభావుడని, ఆయన కాలజ్ఞానం నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాజానికి ఆధ్యాత్మిక విలువలు, నీతి, నమ్మకం పెంపొందించడంలో స్వామివారి బోధనలు ఎంతో కీలకమని అన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు



జయరాములు, రెడ్డప్ప డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, శ్రీశైలం, సునీల్ బ్రహ్మచారి, గోవింద్, కృష్ణ, రవి, పులి శ్రీకాంత్ పటేల్, హైదరాబాద్ కాంగ్రెస్ మాజీ జెంట్స్ సెక్రటరీ అశోక్ చారి, కనతాల శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం నుండి నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రాంత ప్రజల ప్రశంసలను పొందింది. ఈ మహోత్సవం ద్వారా భక్తి, సేవా భావం, సామాజిక ఐక్యత మరోసారి ప్రతిఫలించాయి. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్

**యాచారం, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** మొండిగౌరెల్లిలో కొంతమంది వ్యక్తులు భూకబ్జాలకు పాల్పడుతున్నా రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ ఆరోపించారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. గ్రామంలో పారిశ్రామిక పార్క్ పేరుతో ప్రభుత్వ భూములు సర్వే నెంబర్లు 19.68.127 లలో 677-29 ఎకరాల భూసేకరణ నిమిత్తమై గత ఏడాది నోటిఫికేషన్ విడుదల చేసిందని చెప్పారు. సోమన్న గుడి గుండం మినహాయించి అధికారుల అండదండలతో పలు భూములన్ని తమవే అంటూ అధికారులకు కబ్జా చూపించి ఫోటోలు దిగుతున్నారని అయినా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం దేనికి సంకేతం అన్నారు. భూసేకరణ పేరుతో ఓ పక్క రైతులకు నష్టం జరుగుతుంటే మరో పక్క నాయకులు కోట్ల దందా నడుస్తుందని చెప్పారు. భూ కబ్జా పేరుతో విచ్చలవిడిగా నాయకులు అధికారులు మధ్య భారీగా ముడుపులు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ భూవ ఎల్ని కొల్లాగొడుతున్న ప్రభుత్వ అధికారులే రక్షించకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఈ విషయమై కలెక్టర్ ప్రత్యేక చొరవచూపి సాగుకు అనుకూలంగా ఉన్న కబ్జా భూములకే నష్టపరిహారం అందించాలని లేని యెడల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు.



# దీపావళి నగర్ లో ఘనంగా హిందూ సమ్మేళనం

### భారీగా తరలివచ్చిన హిందూ బంధువులు
### శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని దీపావళి నగర్ కమలానగర్ మార్వెల్ స్పోర్ట్స్ అరేనా ప్రక్కన హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. హిందూ బంధువులు భారీగా తరలి వచ్చిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రాజరాజేశ్వరి ఆలయ పీఠం వ్యవస్థాపకులు ఎం నవీన్ శర్మ విచ్చేశారు, నారీశక్తి కార్య విభాగ పర్యావరణ టోలి సభ్యులు తిప్పి రెడ్డి కుంట స్వర్ణలత రెడ్డి ఈ కార్యక్రమానికి మహిళా వక్తగా,తెలంగాణ ప్రాంత సేవా ప్రముఖ్ గాజుల శివశంకర్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమం అధ్యక్షులు బొడ్డు పల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి సాడాల సురేందర్, కోశాధికారులు సురోజు వి రమణ చారి, దూదిపాల నితిన్ రెడ్డి మాట్లాడుతూ మన ధర్మం సనాతనమైనదని మన సంస్కృతి అజయమైనదని ఈ అద్భుత ప్రయాణంలో రాష్ట్రీయ స్వయం సంగ్( ఆర్ఎస్ఎస్ ) స్థాపించబడి 100 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం హిందువులందరికీ గర్వకారణం అన్నారు. గత శతాబ్దం కాలంగా హిందూ సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ దేశభక్తిని మేల్కొల్పుతూ సాగిన ఈ ప్రయాణం ఇప్పుడు ఒక మహోజ్వల ఘట్టానికి చేరుకుందన్నారు. ఈ వంద సంవత్సరాల తపస్సు ఫలితంగా నేడు హిందూ సమాజం తన అస్తిత్వాన్ని సగర్వంగా చాటుకుంటుందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన హిందూ బంధువులకు కార్యక్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన భక్తుల కోసం తీర్థ ప్రసాదాలను అందజేశారు. దీపావళి నగర్ కాలనీలో హిందూ బంధువుల కోసం అద్భుతంగా నిర్వహించిన ఈ కార్యక్రమం దీపావళి నగర్ పరిసర ప్రాంతాల కాలనీవాసులను విశేషంగా ఆకట్టుకుంది. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని కార్యక్రమానికి విచ్చేసిన హిందూ బంధువులు నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు.

# 28 మద్యం బాటిళ్ల స్వాధీనం : సిఐ బాలరాజు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్డిపిఎల్ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను గ్రాండ్ రిసార్ట్ స్పోర్ట్స్ కంట్రీ లో నిల్వ చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా 28 మద్యం బాటిల్లు ఉన్నాయని సమాచారం మేరకు రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఏ టీం సీఐ బాలరాజు సిబ్బంది కలిసి దాడి చేసి 28 మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నారు.19 మద్యం బాటిల్లు జానీ వాకర్ గా మిగిలిన ఇతర బాటిల్స్ ఉన్నట్లు గుర్తించారు.ఈ కేసులో భవిష్ రాజేష్ జైన్, తనీష్ అగ్రవాల్ అనే వ్యక్తులను అరెస్టు చేసి మహేశ్వరం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు రంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్ తెలిపారు.



# భారతీయ జనతా పార్టీ మోర్చా అధ్యక్షులను ప్రకటించిన మార్నేని ఫణీంద్ర



**ఉప్పల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిందర్ డివిజన్లోని మోర్చా అధ్యక్షులను కమిటీ ఆధ్వర్యంలో ప్రకటించడం జరిగింది ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా దయ్యాల అమరేందర్ కురుమ గిరిజన మోర్చా అధ్యక్షుడుగా బానోతు రాజు నాయక్ మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా శ్రీధర్ల జాన్ లను ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ కమిటీ పాల్గొని ఎన్నుకోబడిన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఓబిసి మోక్ష అమరేందర్ బానోతు రాజు నాయక్ శ్రీధర్ల జాన్ లో మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు పూర్తి స్థాయిలో పనిచేస్తామని డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పరిష్కరిస్తామని ప్రతి విషయంలోనూ డివిజన్ కమిటీ గైడ్లైన్స్ ప్రకారం పని చేస్తామని అన్నారు

# నేడు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - పిలుపునిచ్చిన కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా



**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాను సారం నేడు బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వం ఉదయం 9 గంటలకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్లు, అధ్యక్ష కార్య దర్శులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువ, విద్యార్థి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొనవలసిందిగా మనవి చేశారు.

# మానవత్వం చాటుకున్న స్నేహితుల బృందం



**తలకొండపల్లి, ఏప్రిల్26 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 సంవత్సరంలో పదవతరగతి చదువుకున్న స్నేహితుల బృందం మానవత్వం చాటుకున్నారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మురమోని నరసింహా అనారోగ్యంతో ఇటీవల అకాలీ మరణం పొందారు.దీంతో అ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గమనించిన పదవతరగతి 2000-01 బ్యాచ్ మిత్రులు ఆదివారం స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.బాల్య స్నేహితులు 58మంది సహకారంతో బాధిత కుటుంబానికి రూ.1లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల రాజు,సత్యం,పాష,సంఘునమోని శ్రీను,గణేష్,యాదయ్య,శ్రీను,పాండు,గిరిందర్ రెడ్డి,హరిలాల్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా వాసవిమాత జయంతి వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై వాసవిమాత చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వాసవి మాత ఆశయాలు సమాజానికి మార్గ దర్శకమని, ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాల్లో ముందుండి సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... సామాజిక ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి వర్గం సమన్వయంతో ముందుకు సాగితేనే సమాజం బలోపేతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఏసి ఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశం గుప్తా, వ రాజీ సర్పంచ్ మధుసూధన్ గుప్తా, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పెంటయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు రాములు, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, సభ్యులు రమేష్, కుంచం రవి, సతీష్, తాటిశెట్టి ఆనంద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మలేషియాలో కరాటే కప్ -- తెలంగాణ విద్యార్థుల సత్తా



**అల్వాల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ హెచ్‌ఎంటి కాలనీ లో ఉన్న బైహు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ , ఏప్రిల్ 19: ఏప్రిల్ 17 నుంచి 19 వరకు మలేషియాలో నిర్వహించిన సైలెంట్ నైట్ ఇంటర్నేషనల్ కరాటే కప్--2026 ఘనంగా ముగిసింది. ఇండోనేషియా, మలేషియా, శ్రీలంక, సింగపూర్, భారత్, పాకిస్తాన్, ఇరాన్, డెన్మార్క్ దేశాల క్రీడాకారులు పాల్గొని పోటీలను ఉత్కంఠభరితంగా మార్చారు. ఈ అంతర్జాతీయ వేదికపై తెలంగాణకు చెందిన బైహు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో మెరిశారు. మొత్తం 6 మంది విద్యార్థు లు పాల్గొనగా, జట్టు కలిపి 5 పతకాలు సాధించి రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చారు. కార్తిక డొక్కా -- గోల్డ్ (6--7 ఏళ్ల బాలికల కాటా), బ్రాంజ్ (కుమిటే ం18 కేజీ) హసిత పగిడిమర్రి -- గోల్డ్ (13 ఏళ్ల టీమ్ కుమిటే) రేయాన్ష్ ఆనంద్ -- సిల్వర్ (6--7 ఏళ్ల బాలుర కాటా) ఇషాన్ భగత్ -- బ్రాంజ్ (13 ఏళ్ల టీమ్ కుమిటే) విజయాలు విద్యార్థుల కఠిన శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనమని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భారత జట్టు కోచ్, అకాడమీ వ్యవస్థాపకుడు మాస్టర్ నాని పులగార నాయకత్వం జట్టు విజయానికి కీలకమైంది. ఈ సందర్భంగా అల్వాల్ హెచ్‌ఎంటి కాలనీలోని అకాడమీ బ్రాంచ్ నుంచి కొంపల్లి బ్రాంచ్ వరకు విద్యార్థులు, తల్లిదండ్రులు, అభిమానులు పాల్గొని భారీగా బైక్, కార్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానికంగా ఆకట్టుకుని విజేతలకు ఘన స్వాగతం పలికింది. ఈ జట్టుకు భారత జట్టు కోచ్ మరియు బైహు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు ఒ చైర్మన్ మాస్టర్ నాని పులగార నాయకత్వం వహించారు. ఆయన మార్గదర్శకత్వం ఈ విజయానికి కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా మాస్టర్ నాని పులగార మాట్లాడుతూ, విద్యార్థుల విద్యార్థుల ప్రదర్శన తన అంచనాలను మించి ఉందని, అంతర్జాతీ స్థాయిలో ఈ ఫలితాలు సాధించడం గర్వకారణమని మాస్టర్ నాని పులగార తెలిపారు. తెలంగాణకు ఈ విజయం మరిన్ని అంతర్జాతీయ విజయాలకు నాంది పలుకుతుందని పేర్కొన్నారు.

# ఎంత ఎదిగినా మన సంస్కృతి సంప్రదాయాలను మరవొద్దు

**- గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**- హిందూ సమ్మేళనం ఐక్యత వైపు సాగే ధర్మ గమనానికి నాంది**

**- తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి తండా బంజారా గ్రౌండ్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "హిందూ సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ డా. బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి (శృంగేరి శారదా పీఠం ఆశీర్వాదం పొందిన ప్రముఖ పండితుడు)హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ... హిందూ సంప్రదాయాలు, ఆచారాలు,సాంస్కృతిక విలువల గొప్పతనాన్ని విశదీకరించి,సమాజంలో వాటి ప్రాధాన్యతను ప్రతిపాదించారు. ప్రస్తుత కాలంలో యువత ఈ సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని కూడా వారు వివరించారు. తన ప్రసంగంలో సనాతన ధర్మం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సనాతన ధర్మం కేవలం ఒక మతం మాత్రమే కాకుండా సంపూర్ణ జీవన విధానం అని,అది మన సంస్కృతి,సంప్ర దాయాలు మరియు నైతిక విలువలను కాపాడే పునాదిగా నిలుస్తుందని తెలిపారు. హిందూ ధర్మంలో ఉన్న సహన భావం,పరస్పర గౌరవం,ప్రకృతి పట్ల కృతజ్ఞత వంటి గొప్ప విలువలను యువత అవగాహన చేసుకుని ఆచరించాలని పిలుపునిచ్చారు. కుటుంబ వ్యవస్థ,గురు-శిష్య పరంపర, పండుగలు సంప్రదాయ ఆచారాలు మన సమాజాన్ని బలంగా నిలబెట్టే ముఖ్యమైన ఆధారాలు అని ఆయన స్పష్టం చేశారు. ఈ హిందూ సమ్మే ళనం కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ ప్రజలు,హిందూ బంధువులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయడం విశేషం. సమాజంలో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం సేవాభావాన్ని మరింత బలపరిచిన ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది భక్తులు, ప్రజలు పాల్గొని విశేష స్పందన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిలిపారు. హిందూ సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ్రైవ్ 245 మందిపై కేసులు

**- హెల్మెట్ పెట్టుకోకుండా వాహనాలు నడుపుతునవారిపై పై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక దృష్టి**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 245 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 197 ద్విచక్ర వాహనదారులు,12 ఆటోలు,36 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.

బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---196 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,28 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,21 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చ నున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (20.04.2026--25.04.2026) లో మొత్తం189 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 00 మందికి జరిమానా, జైలు శిక్ష,02 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,187 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# అంబేద్కర్ రాజ్యాంగంపై దొరల అహంకారమా

**-రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ**

**- దాడులు చేస్తే తోలు తీసి చెప్పులు కొట్టుకుంటాం**

**- కొత్తూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

**- దాడిని తీవ్రంగా పరిగణించిన నేతలు**

**- సంఘం కొత్తూరు మండల అధ్యక్షుడు ఎరోళ్ల జగన్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా ఖండించిన కొత్తూరు, నందిగామ మండలాల సర్పంచులు..**



**కొత్తూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** బడుగు బలహీన వర్గాల రాజకీయ ఎదుగుదలను కొందరు అగ్రకుల రాబందులు జీర్ణించుకోలేకనే దాడులకు పాల్పడుతున్నారని సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో కొత్తూరు,నందిగామ మండలాల సర్పంచులు కొత్తూరు పురపాలక కేంద్రంలో సమావేశం నిర్వహించారు. షాద్ నగర్ నియోజకవర్గం, జిల్లేడు చౌదరిగూడ మండలం, ఎలుకగూడ గ్రామ సర్పంచి బందెయ్యపై ఈదమ్మ జాతరలో జరిగిన దాడిని వారు పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించారు. దాడికి సూత్రధారిగా వ్యవహరించిన ఆ గ్రామ మాజీ సర్పంచి కుమారుడు రాంరెడ్డిని, దాడిలో భాగస్వాములైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొమ్ము కృష్ణ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి పాలించే అవకాశం వస్తుందని, దీనిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. రాజకీయ ఆధిపత్యానికి గండిపడినందుకు ఓర్వలేక రామ్ రెడ్డి ఈ ఘాతుకానికి పాల్పడడం, ఆయన రాజకీయ పరిణితి స్థాయిని గుర్తు చేస్తోందని విమర్శించారు. ఇలాంటి మనస్తత్వం కలిగిన నేతలు తమ పంథాను మార్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ.. రామ్ రెడ్డి కుటుంబం వద్ద చిన్నప్పుడు ఎప్పుడో పనిచేసిన బందెయ్య తమ కళ్ళముందే రాజకీయంగా ఎదగడం నచ్చకనే అతన్ని అంతమొందించాలని చూసినట్లు ఆయన ఆరోపించారు. రామ్ రెడ్డితో పాటు దీని వెనకున్న కుట్ర దారులను గుర్తించి ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా,చేగూరు సర్పంచ్ మంకాల శ్రీశైలం,మల్లాపూర్ సర్పంచ్ చిట్టీడి నరసింహారెడ్డి,మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు,అప్పారెడ్డిగూడ సర్పంచి మల్లేష్,ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కల్యాణం

**- స్వామి వారి కల్యాణం... కమనీయం**

**- కళ్యాణాన్ని తిలకించి పులకించిన భక్తజనం**

**- ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**



**తలకొండపల్లి, ఏప్రిల్26 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ఆదివారం స్వామివారి కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు.13వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచ్ బూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఆలయ చైర్మన్ మొగిలి శెట్టి జగన్,వైస్ చైర్మన్ ఢిల్లీ నిరంజన్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యుల అధ్వర్యంలో ఆలయాన్ని పచ్చని తోరణాలతో,కలర్ కలర్ లైట్లతో,రకరకాల పువ్వులతో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.వేదపండితులు రామేశ్వర మూర్తి,శ్రీనివాస మూర్తిల అధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య కల్యాణోత్సవం వైభవంగా కొనసాగింది.స్వామి వారి కల్యాణ మండపంలో గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ సొప్పరి మేఘమాల చంద్రశేఖర్,సొప్పరి సుగుణ సంతోష్‌లు పుణ్య దంపతులు కూర్చుని ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణోత్సవాన్ని జరిపించారు.స్వామి వారి కళ్యాణానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్,ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..స్వామి వారి కళ్యాణాన్ని తిలకించడానికి వేల సంఖ్యలో భక్తులు హాజరు కావడం హిందూ ధర్మ సమూహానికి నాందిగా పలుకుతుందన్నారు.ప్రతి ఒక్కరూ దైవభక్తితో ఉంటే ముక్తి లభిస్తుందన్నారు.ప్రతి ఏటా జరిగే స్వామి వారి కల్యాణోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారి కల్యాణాన్ని వీక్షించడం భక్తి మార్గానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు.ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పులకించారు.అనంతరం ముఖ్య అతిథులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.తదనంతరం గ్రామానికి చెందిన సొప్పరి తిరుపతయ్య,విట్టల్,సంతోష్‌లు ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .అనంతరం సాయంత్రం ఆలయం చుట్టూ బండ్లు తిరుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఆలయ చైర్మన్ మొగిలి శెట్టి జగన్,వైస్ చైర్మన్ ఢిల్లీ నిరంజన్,ఉప సర్పంచ్ చంద్రశేఖర్,కమిటీ సభ్యులు ఆంజనేయులు గౌడ్,రఘుమారెడ్డి,బురమోని అంజయ్య,బురమోని లక్ష్మీనారాయణ,గ్రామ పెద్దలు అంజనేయులు గౌడ్,వార్డు సభ్యులు గొర్రె మల్లేష్ ముదిరాజ్,శివ కుమార్ గౌడ్,బాషమోని మల్లేష్ నాయకులు బురమోని శ్రీకాంత్,పబ్బతి వెంకటయ్య,శేఖర్,శివరాజ్ గౌడ్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు మహిళలు తదితరులు ఉన్నారు.

# రాకమచర్ల వెంకటదాసు సాహిత్య వైభవం ప్రపంచవ్యాప్తం కావాలి



**చేవెళ్ల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** రాకమచర్ల వెంకట దాసు కీర్తనలు భక్తి సంపదను ప్రపంచానికి పరిచయం చేసే అపూర్వ శక్తి కలిగివున్నాయని ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన జాతీయ సదస్సులో ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహరెడ్డి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి, అనంత వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తూర్పు మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఉమ్మెత్తల గ్రామంలో పీఠం స్థాపించిన రాకమచర్ల వెంకట దాసు లక్షకు పైగా సంకీర్తనలు రచించి భక్తి పరంపరను విశేషంగా విస్తరింపజేశారని తెలిపారు. ఆయన రచనలు భాషా మాధుర్యంతో పాటు ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నాయని చెప్పారు. చిన్ననాటి నుంచే వెంకట దాసు కీర్తనలు ప్రజల జీవనంలో భాగమై భక్తి భావనను పెంపొందించాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వెంకట దాసుపై ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఆయన తత్వాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలంగాణ సాహిత్య వారసత్వాన్ని కాపాడి భావితరాలకు అందించడం అందరి బాధ్యత అని ఉద్ఘాటించారు. ప్రత్యేక సంచికను తెలంగాణ సాహిత్య అకాడమీ ముద్రించనున్నట్లు తెలిపారు. అక్నపూర్ భజన బృందం ఆలపించిన భజనలు సభలో భక్తి పారవశ్యాన్ని నింపాయి. కార్యక్రమంలో అనంత వ్యవస్థాపకులు దోరవేటి, అధ్యక్షులు ఆశీర్వాదం, కార్యదర్శి కమలేష్, పసుల హనుమంతు, ఉపాధ్యక్షులు వడచర్ల సత్యం, ప్రముఖ కవి దుబ్బాకుల కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనగర్‌లో ఆధ్యాత్మిక వైభవం... దేవాలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా



**అల్వాల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ ఆదివారం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి సమేత నగరవేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రథమ వార్షిక మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అట్టహాసంగా జరిగింది. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు వేదమంత్రాల నినాదాలతో మార్మోగి, భక్తుల రద్దీతో సందడి నెలకొంది.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందారు. వాసవి కన్యక పరమేశ్వరి జన్మోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అభిషేకాలు, చండీ హోమం, స్థాపిత దేవత హవనం, మహాదాశీర్వచనం వంటి విశిష్ట కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేవాలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా సమాజానికి మార్గదర్శక కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. ప్రజల్లో ఐక్యత, సాంస్కృతిక విలువలు పెంపొందించడంలో ఇలాంటి మహోత్సవాల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. సంప్రదాయాలను భావితరాలకు అందించే వేదికలుగా ఆలయాలు కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు విస్తృతంగా పాల్గొన్నారు. అధ్యక్షుడు సిరిపురము ఆనంద్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధాన కార్యదర్శి ఉప్పల రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అమర శ్రీనివాస్, కోశాధికారి దేచు గంగాధర్ తదితరులు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, ఈసీ సభ్యులు సమన్వయంతో పని చేసి మహోత్సవాన్ని విజయవంతం చేశారు.అలాగే బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శరణ్ గిరి, వెంకటేష్, నర్సింగరావు, మహేషతదితరులు హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. కాలనీ నివాసులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందారు.మొత్తంగా సూర్యనగర్‌లో జరిగిన ఈ ప్రథమ వార్షిక మహోత్సవం భక్తి, ఐక్యత, సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచి, స్థానికులకు మరచిపోలేని ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

# ఫ్లడ్ లైట్ పనిచేయక చీకటిలో సత్యసాయి కాలనీ -

**- దొంగతనాలకు పెరుగుతున్న అవకాశాలు**

**. నెలలుగా పనిచేయని ఫ్లడ్ లైట్...**

**అంధకారంలో మునిగిన ప్రధాన రహదారి**



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి, అల్వాల్ పరిధిలోని సత్యసాయి కాలనీ -- అస్మత్‌పేట్ ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్ గత కొన్ని నెలలుగా పనిచేయకపోవడంతో ప్రాంతం మొత్తం అంధకారంలో మునిగిపోయింది. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి దారి తీసింది.ప్రధాన రహదారి అయినప్పటికీ రాత్రి వేళల్లో పూర్తిగా చీకటి నెలకొనడంతో పలు కాలనీలలో టూ వీలర్ల నుండి పెట్రోల్ దొంగతనాలు జరుగుతున్నాయని, మందుబాబులకు ఇది అడ్డాగా మారిందని, అనుమానాస్పద కదలికలు పెరిగాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహిళలు, వృద్ధులు రాత్రివేళల్లో ప్రయాణించడానికి భయపడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ప్రజా భద్రత దృష్ట్యా వెంటనే స్పందించి పనిచేయని ఫ్లడ్ లైట్‌ను మరమ్మతు చేసి వీధిలో సరైన వెలుతురు కల్పించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కుల వివక్షతో సర్పంచ్‌పై హత్యాయత్నం.. ఇది అమానుషం!

**- నిందితులను కఠినంగా శిక్షించాలి**

**- చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం డిమాండ్**

**కొత్తూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)**ఎలుకగూడెం సర్పంచ్ బందయ్యపై తక్కువ కులం వాడు అని జాతర ఉత్సవాల్లో పాల్గొనకుండా అడ్డుకోవడమే కాకుండా, మారణాయుధాలతో హత్యాయత్నానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని చేగూరు గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం అన్నారు.గ్రామ సర్పంచ్ జాతర ఉత్సవాలకు వెళ్తుండగా, ఉమ్మగళ్ళ నరసింహులు, సురేష్,యాదయ్య మరియు వారి అనుచరులు బాధితుడు బందయ్యపై కర్రలు,రాళ్లు, మారణాయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.ఆయన ప్రస్తుతం ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనీ అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంకాల శ్రీశైలం మాట్లాడుతూ..కులరహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే, గ్రామీణ ప్రాంతాల్లో పెత్తందారీ అహంకారంతో ఉన్న కొందరు వ్యక్తులు బలప్రదర్శనలకు దిగడం దారుణం.గత ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక, అభివృద్ధి పనులను అడ్డుకుంటూ, మాజీ సర్పంచ్ రామిరెడ్డి సూచనలతో ఈ దాడులు చేయిస్తున్నారు. గతంలో కూడా బందయ్యపై రెండుసార్లు దాడులు జరిగాయి, ఇది ముమ్మాటికీ కక్షసాధింపు చర్యే అని స్పష్టం చేశారు.నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, వారిని కఠినంగా శిక్షించాలని చేగూర్ సర్పంచ్ శ్రీశైలం డిమాండ్ చేశారు.గ్రామాల్లో ఇలాంటి వివక్షను, దౌర్జన్యాలను ఏ మాత్రం ఉపేక్షించేది లేదని, బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ఆయన హెచ్చరించారు.



# సర్పంచ్‌పై దాడి చేయడం అప్రజాస్వామికం

## - నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి
## - తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్



**తలకొండపల్లి, ఏప్రిల్26 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలం ఎలుకగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బందెయ్యపై విచక్షణారహితంగా మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచిన అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి తదితర నిందితులపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ ఆదివారం డిమాండ్ చేశారు.వివక్ష చూపుతూ గ్రామంలో ఈదమ్మ జాతర జరపకుండా మార్గమధ్యలోనే కుట్ర పూరితంగా అడ్డుకొని మారణాయుధాలతో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి అతని అనుచరులు తెగబడి సర్పంచ్ పై దాడి చేయడం అవివేకమని అన్నారు.ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఎన్నికల్లో తనకంటే తక్కువ కులం వాడు గెలిచాడని కక్షపెంచుకొని ఇలా విచక్షణ రహితంగా దాడులు జరపడం అవమానియా ఘటనగా పేర్కొంటూ..కుల వివక్ష కోసం పాకులాడుతున్న మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకొని,వారిని తక్షణమే జైలుకు పంపాలని తలకొండపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు.

# పూస్తేమెట్టెలు అందజేర



**మేడ్చల్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ వచ్పల్లి అర్చన శ్రీనివాస్ ముదిరాజ్ ఎల్లంపేట్ గ్రామానికి చెందిన పద్మశ్రీ శ్రీనివాస్ దంపతుల కుమార్తె వివాహ సందర్భంగా ఆదివారం పూస్తే మెట్టెలు అలాగే 25 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. 24 వ వార్డు అభివృద్ధిలో తోడ్పడడమే కాకుండా, వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తూనే తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, నాగ చారి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సర్పంచ్ పై దాడి దారుణం..

## కొడిచెర్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీధర్



**కొత్తూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** అన్ని రంగాలలో వెనుక పడిన బీసీలు ఇప్పుడిప్పుడే రాజకీయంగా నిలదొకు ్క కునే ప్రయత్నం చేస్తుంటే వారి ఉన ్నతిని సహించలేక కొంతమంది జాడ ులకు పాల్పడడం, హత్యాయ ుత్నాలకు దిగజారడం దారుణమని కొడిచెర్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీధర్ అన్నారు.జిల్లేడు చౌదరిగుడా మండలం సర్పంచ్ బందయ్యపై హత్యాయత్నాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీ వర్గాలకు చెందిన వ్యక్తు లపై ఎవరు దాడి చేసిన సహించేది లేదని హెచ్చరించారు.గ్రామ ప్రథమ పౌరుడు గా జాతర ఉత్సవాలలో పాలుపంచుకునేందుకు వెళితే సహించలేక ఎలా ంటి చర్యలకు దిగజారడం అగ్రవర్ణాల కుల వివక్షనే అని అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహనీయుల ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం
## - మహనీయుల జాతర పోస్టర్ ఆవిష్కరణ



**చేవెళ్ల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):**మహనీయులు సమాజానికి చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, అంటరానితనం నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతి వంటి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. ఈనెల 30న నిర్వహించనున్న మహనీయుల జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం చేవెళ్లలో ఆవిష్కరించి ప్రజలను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయులు తమ జీవితాలను సమా జ సేవకు అంకితం చేసి వెనుకబడిన వర్గాల కోసం విశేషంగా పనిచేశారని తెలిపారు. వారి త్యాగాలు, సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహనీయుల జాతర కేవలం ఉత్సవం మాత్రమే కాకుండా వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా మారాలని అన్నారు. యువత మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహనీయుల జాతర కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, జిల్లా యువ నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి, మహనీయుల కమిటీ వైస్ చైర్మన్ మాచన్‌పల్లి రామస్వామి, కోశాధికారి ఏర్పుల మల్లేష్, చేవెళ్ల కమిటీ సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నాగిరెడ్డి కాలనీలో హిందూ సమ్మేళనం జోష్



**అల్వాల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ నాగిరెడ్డి కాలనీలో నిర్వహించిన హిందూ సమ్మేళనం ఉత్సాహభరితంగా జరిగింది. ప్రాంతానికి చెందిన వివిధ వర్గాల ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేదమంత్రాల నడుమ దీపప్రజ్వలనతో సభను ప్రారంభించారు.సమ్మేళనానికి అధ్యక్షత వహించిన శ్రీ ఉమేష్ నాయుడు మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో యువతలో ధర్మ చైతన్యం పెంపొందించడం అత్యవసరమని ఆయన తెలిపారు.కార్యదర్శి శ్రీ బొందిలి జును సింగ్ మాట్లాడుతూ సమాజ ఐక్యతే ప్రధాన బలం అని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే శాంతి, సామరస్య వాతావరణం నెలకొంటుందని అన్నారు. కోశాధికారి శ్రీ అజయ్ సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు.మహిళా కన్వీనర్ శ్రీమతి కోస్గి కవిత అశోక్ మాట్లాడుతూ మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో కీలకమని, వారు ముందుకు వస్తే సమాజం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు శ్రీ గుండ రామచంద్ర రెడ్డి, శ్రీ ఉమా మహేశ్వర రావు, శ్రీ రవికాంత్, శ్రీ వెంకటేశ్వర రావు, శ్రీ గాలి రెడ్డి, శ్రీ మహేందర్, శ్రీ హిమాంశు సాహు, శ్రీ కర్ణాటకపు శ్రీనివాస రావు గారు లు కుటుంబ విలువలు, యువత బాధ్యతలు, సంప్రదాయాల పరిరక్షణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.కార్యక్రమ వాఖ్యాత శ్రీ చిటుకుల నవీన్ రెడ్డి యువతకు దిశాబోధన చేస్తూ ధర్మమే సరైన మార్గమని వివరించారు. యువత "ధర్మమే మార్గం", "ఐక్యతే శక్తి" అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.సమ్మేళనంలో సేవా కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది. భవిష్యత్తులో అన్నదానం, విద్యా సహాయం వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపా

# హయత్ నగర్ లో ఘనంగా ఏ.ఆర్.సి ట్రేడర్స్ మార్ట్ హోల్ సేల్ ప్రారంభం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి)**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఇంజాపూర్ వెళ్లే రోడ్డులో గల పెద్దమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఏఆర్సి ట్రేడర్స్ మార్ట్ భవిష్యత్తు అనే ప్రోడక్ట్తో నూతన ఒరవడితో హోల్‌సేల్ ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని రవీందర్ గౌడ్,రాష్ట్ర యువ నాయకులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు హాజరై ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సరుకులు అందించడం ముఖ్య లక్ష్యమని తెలిపారు. నిర్వాహకుడు హనుమర్ల వీర బ్రహ్మచారి మాట్లాడుతూ హోల్‌సేల్ రిటైల్ విధానంలో అన్ని రకాల సరుకులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇంటికి అవసరమైన పప్పులు, దినుసులు, జనరల్ స్టోర్‌కు సంబంధించిన వస్తువులు ఒకేచోట లభిస్తాయని తెలిపారు.ఎమ్మార్పీ ధరపై 5 శాతం డిస్కౌంట్ అందిస్తున్నామని,ఈ ఆఫర్ నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ పునఃనిర్మాణానికి విరాళం అందజేత





**తలకొండపల్లి,ఏప్రిల్26 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునఃనిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు.ఆదివారం చౌదర్ పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయ వద్ద గ్రామస్థులు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో గ్రామానికి చెందిన సిఐ కొమిరెడ్డి కొండల్ రెడ్డి హనుమాన్ దేవాలయ పునఃనిర్మాణానికి రూ.1లక్ష రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు.అలాగే గ్రామ నాయకులు తూర్పు శ్రీను తమ వంతుగా రూ.11వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ పునఃనిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.హనుమాన్ దేవాలయ నిర్మాణం వచ్చే నెల 3న అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.హనుమాన్ దేవాలయ నిర్మాణానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాపాలన,నాయకులు యువకులు తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేబుయ్యాని మనోహర్ రెడ్డి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**బషీరాబాద్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల మాజీ జెడ్పీటిసికొర్విచెడ్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి కుమార్తె, జీవన్గి గ్రామానికి చెందిన బుసిరెడ్డి రామకృష్ణారెడ్డి కుమారుని వివాహం ఆదివారం తాండూర్ పట్టణంలో వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది ఈ వివాహ వేడుకలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,విట్టల్ రెడ్డి, సర్పంచ్ వెంకటేష్ మారాజు, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీరాజ బాల్రెడ్డి , కర్ణం పురుషోత్తం, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, హంపి రెడ్డి,గ్రామ పెద్దలు యువకులు పలువురు రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకలలో పట్నం మహేందర్ రెడ్డి

### -నూతన వధూవరులకు శుభాకాంక్షలు చెప్పిన ప్రభుత్వ చీఫ్ విఫ్

**తాండూరు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణం సల్లా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పెళ్లి వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పెద్దోళ్ల ఆనంద్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు చెప్పారు. తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు బోయ లాలప్ప, కుమారుడు బోయ అశోక్ కుమార్, లక్ష్మి ప్రసన్నల వివాహ వేడుకల్లో పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదేవిధంగా డిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విట్టల్ రెడ్డి,



పలువురు బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ళ నర్సింలు, గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజ ప్ప గౌడ్,గౌతమ్, జనార్ధన్, శ్రీశైలం, వెంకట్ రెడ్డి,తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించినారు

# తాండూరులో జరిగిన పెళ్లి వేడుకలలో అసెంబ్లీ స్పీకర్

### -నూతన వధూవరులకు శుభాకాంక్షలు చెప్పిన నేతలు



**తాండూరు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం సల్లా గార్డెన్స్ లో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు బోయ అశోక్ కుమార్, ప్రసన్న లక్ష్మి వివాహ వేడుకలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. కందనెల్లి గ్రామ శివారులోని జీపీఆర్ గార్డెన్స్ లో భషీర్ మియ్య తండా మాజీ సర్పంచ్ మిత్రు నాయక్ మేనకోడలు వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే వినాయక కన్వెన్షన్ లో జరిగిన బషీరాబాద్ మండల మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిదంగా పట్టణ శివారులోని భవాని ఫంక్షన్ హాల్ లో రాంపూర్ సర్పంచ్ పట్లోళ్ళ వెంకట్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. తాండూర్ మండలం చెంగోల్ వాస్తవ్యులు గోపాల్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. తులసి గార్డెన్స్, వినాయక కన్వెన్షన్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం, రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలలో పలువురు రాజకీయ నాయకులు అభిమానులు బంధువులు పాల్గొన్నారు.

# అన్ని మతాలను గౌరవించే ప్రభుత్వం మాది

### -అధికారికంగా వైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతి వేడుకలు

### -ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని సన్మానించిన వైశ్యులు

**తాండూరు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :-** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవించి అధిక ప్రాదినత ఇస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు.దీంతో తాండూర్ పట్టణంలోని ప్రముఖ దేవాలయం శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వం అధికారికంగా వైశ్య కుటుంబాల సమక్షంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలకు నిర్వహించామని చెప్పారు. అదేవిదంగా



అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య సమాజానికి చెందిన ప్రముఖులు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి వాసవి మాత విగ్రహాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నిరజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సిములు, వ్యాపారస్తులు, మహిళా ప్రతినిధులు, పలువురు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండల్ జలాల్ పూర్ గ్రామం సర్పంచ్ జై వీర్లాల్ తమ్ముని కూతురు సరిత, లక్ష్మణ్ పెళ్లి కార్యక్రమంలో పాల్గొన్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి ఎల్లప్పుడు మీరు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, లక్ష్మణ్. ఏరియా లాల్, సూర్య నాయక్. గ్రామ పెద్దలు బంధుమిత్రులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలిపారు.



## త్రాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్న సర్పంచ్



**తలకొండపల్లి, ఏప్రిల్26 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రజలు త్రాగునీరుకు ఇబ్బంది పడోద్దని త్రాగునీరు సమస్యలను పరిష్కరించడానికి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ తమదైన శైలిలో కృషి చేస్తున్నారు.తలకొండపల్లిలో త్రాగునీరు కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా 12వ వార్డులో ఉన్న పాత బోరు బావి గుర్తించి కొత్త మోటార్ ఏర్పాటుకై ఆదివారం చర్యలు తీసుకోవడం జరిగింది.సర్పంచ్ చేసే సేవల పట్ల గ్రామస్థులు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్తో పాటు వార్డు సభ్యులు పెరుమాళ్ల అలివేలుఅంజయ్య తదితరులు ఉన్నారు

## భక్తి శ్రద్ధలతో మల్లన్న బోనాల ఉత్సవాలు

### - ప్రత్యేక పూజలు పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డు దామరగిద్ద, తంగడపల్లి గ్రామంలో మల్లన్న బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో సంప్రదాయ పండుగలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతాయని అన్నారు. మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో స్థానిక కౌన్సిలర్లు, శైలజ ఆగిరెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, పెద్దోళ్ల దయాకర్, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా,వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది.

## మార్వాడీలకు స్మశాన వాటిక పదిలం

### -భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో తాండూరు మార్వాడి సమాజాయనికి కేటాయించిన స్థలంలో శ్మశానవాటిక నిర్మాణానికి స్థానిక మార్వాడి సమాజం సమక్ష ంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా మార్వాడి సమాజానికి గతంలో స్మశాన వాటిక నిర్మాణం కోసం కేటాయ ంచిన భూమి పదిలంగానే ఉందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభయమి చ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ధార సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సిములు, పలువురు మార్వాడి యో మంచు ప్రతినిధులు తదితరులు ఉన్నారు.